ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 14.12.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. జాతీయ ఇంధన పొదుపు దినోత్సవం సందర్భంగా ఈ రంగంలో విశేష సేవలందించిన పలువురిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు న్యూఢిల్లీలో సత్కరిస్తారు.

2. భారత్, జోర్డాన్ దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు నిండిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపటి నుంచి రెండు రోజుల పాటు జోర్డాన్‌లో పర్యటిస్తారు.

3. దేశంలోని ప్రతి ఇంటికి తపాలా, బ్యాంకింగ్, బీమా సేవలను అందించే పోస్ట్ మెన్ విశ్వసనీయ వారధులని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అభివర్ణించారు.

4. ఐదు టీ20 మ్యాచ్ ల క్రికెట్ సిరీస్ లో భాగంగా ధర్మశాలలో జరిగే మూడవ మ్యాచ్‌లో భారత్, దక్షిణాఫ్రికా జట్లు ఈరోజు తలపడతాయి.

------------------------------

**ENERGY DAY**

ఈరోజు దేశ వ్యాప్తంగా 'జాతీయ ఇంధన పొదుపు దినోత్సవం' జరుపుకుంటున్నారు. ఇంధన వనరులను సమర్థవంతంగా వినియోగించడం, భవిష్యత్తు తరాల కోసం వాటిని సంరక్షించాల్సిన ప్రాముఖ్యత గురించి ప్రజలలో, ముఖ్యంగా విద్యార్థులు, యువతలో అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యం. దేశంలో మొదటి జాతీయ ఇంధన పొదుపు దినోత్సవాన్ని

1991లో జరుపుకున్నారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రతి సంవత్సరం ఈ వేడుకలను నిర్వహిస్తుంది.

**NSD**

**-------------------------**

**PREZ-ENERGY DAY**

ఈ సందర్భంగా న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతారు. ఈ సందర్భంగా 2025 జాతీయ ఇంధన పొదుపు పురస్కారాలు, ఇంధన రంగంలో విశేష సేవలందించిన పురస్కార గ్రహీతను జాతీయ చిత్రలేఖన పోటీ 2025 విజేతలను రాష్ట్రపతి సత్కరిస్తారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తారు. ఇంధన వనరులను సమర్థవంతంగా వినియోగించడం, ఇంధన పొదుపు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించేందుకు ఏటా డిసెంబర్ 14వ తేదీన జాతీయ ఇంధన పొదుపు దినోత్సవాన్ని జరుపుకుంటారు. కాగా 2025 జాతీయ ఇంధన పొదుపు పురస్కారాలకు 680 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ పాల్గొన్న ఇంధన సామర్థ్యంపై ప్రసంగిస్తారు.

**NSD**

**-------------------------**

**PM-JORDAN-AMBASSADOR**

జోర్డాన్ రాజు అబ్దుల్లా II బిన్ అల్ హుస్సేన్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపటి నుండి మంగళవారం వరకు జోర్డాన్‌లో పర్యటిస్తారు. రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75 ఏళ్లు నిండిన సందర్భంగా జోర్డాన్‌తో పూర్తి స్థాయి ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకుంటారు. భారత్, జోర్డాన్ ల మధ్య విస్తరిస్తున్న ఆర్థిక సంబంధాలను బలపరుచుకుంటారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 2.8 బిలియన్ డాలర్లుగా ఉంది.

దేశ వ్యవసాయ రంగానికి అవసరమైన ఎరువులు, ఫాస్ఫేట్ల సరఫరా నుండి సాంస్కృతిక సంబంధాలను మెరుగుపరిచేందుకు ఇరు దేశాల భాగస్వామ్యం దోహదపడుతుందని జోర్డాన్‌లోని భారత రాయబారి మనీష్ చౌహాన్ అన్నారు. అంతేకాకుండా దాదాపు 500 మిలియన్ డాలర్ల పెట్టుబడులతో భారతీయ సంతతికి చెందిన దాదాపు పదిహేను వస్త్ర కంపెనీలు జోర్డాన్ పారిశ్రామిక మండలాల్లో పనిచేస్తున్నాయని తెలిపారు. వాణిజ్యం, ఆహార భద్రత, ప్రజల సంబంధాల విషయంలో ఈ పర్యటన ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

**S/B-MANISH CHOUHAN**

**NSD**

------------------------

**TELANGANA PANCHAYAT POLLING**

తెలంగాణ రాష్ట్రంలో రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఈ ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుంది. పోలింగ్ ముగిసే సమయానికి క్యూ లైన్లలో ఉన్న వాళ్లకు ఓటేసే అవకాశం కల్పిస్తామని అధికారులు చెప్పారు. షెడ్యూల్ ప్రకారం రెండో విడతలో మొత్తం 4వేల 332 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా, 415 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. రిజర్వే షన్లు, ఇతర సమస్యలతో 6 గ్రామాల్లో ఎన్నికలు జరగటం లేదు. దీంతో 3వేల 911 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఈ స్థానాల్లో 12వేల 782 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అలాగే, ఈ విడతలో 29వేల 913 వార్డు స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఈ స్థానాల్లో 71వేలకు పైగా అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

**DESK**

------------------------

**BJP-CONGRESS RALLY**

ఎన్నికల ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ గందరగోళం సృష్టిస్తోందని బీజేపీ విమర్శించింది. ఈ రోజు న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర మాట్లాడుతూ, ఎన్నికల సంస్కరణలపై పార్లమెంటులో ఇప్పటికే విస్తృత చర్చలు జరిగాయని తెలిపారు. ఈ చర్చల సందర్భంగా ప్రతిపక్షాలు లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాయింట్ వారీగా సమాధానాలు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ రాజ్యాంగ సంస్థలను అగౌరవపరుస్తోందని సంబిత్ పాత్ర ఆరోపించారు.

**NSD**

------------------------

**SCINDIA-POSTMAN**

దేశంలోని ప్రతి ఇంటికి తపాలా బ్యాంకింగ్, బీమా సేవలను అందించే పోస్ట్ మెన్‌లను కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా విశ్వసనీయ వారధులుగా అభివర్ణించారు. గ్రామీణ భారతాన్ని అనుసంధానించడంలో దేశ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో వారు కీలక పాత్ర పోషిస్తారని మంత్రి చెప్పారు. కొల్హాపూర్‌లో నిన్న జరిగిన గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళన్‌లో  జ్యోతిరాదిత్య సింధియా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి గోవా, పూణే సుమారు 6 వేల మంది గ్రామీణ డాక్ సేవక్‌లు హాజరయ్యారు.

దాదాపు 6 లక్షల 5 వేల గ్రామాల్లో సేవలందిస్తున్న 1.65 లక్షలకు పైగా పోస్టాఫీసులు తపాలా సేవలు అసమానమైన ఉనికిని చాటుతున్నారనియ మంత్రి పేర్కొన్నారు. ఆవిష్కరణ, విశ్వసనీయత, మెరుగైన విధానాలతో పోస్టల్ విభాగాన్ని ఆధునిక లాజిస్టిక్స్, సేవా శక్తి కేంద్రంగా మార్చాలని మంత్రి పిలుపునిచ్చారు. కాగా ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర నుండి అత్యుత్తమ పనితీరు కనబరిచిన 10 మంది గ్రామీణ డాక్ సేవకులను మంత్రి సత్కరించారు.

**NSD**

------------------------

**UN CHIEF- CONDEMN SUDAN**

సూడాన్‌లోని కడుగ్లిలో నిన్న UN శాంతి పరిరక్షక లాజిస్టిక్స్ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని జరిగిన డ్రోన్ దాడులను ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో అబెయ్ కోసం UN తాత్కాలిక భద్రతా దళంలో పనిచేస్తున్న బంగ్లాదేశ్ శాంతి పరిరక్షక దళానికి చెందిన ఆరుగురు సిబ్బంది మరణించగా, మరో ఎనిమిది మంది గాయపడ్డారు. కాగా అబెయ్ అనేది సూడాన్, దక్షిణ సూడాన్ మధ్య వివాదాస్పద ప్రాంతంగా ఉంది.

ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన శాంతి పరిరక్షకుల కుటుంబాలకు బంగ్లాదేశ్ ప్రభుత్వానికి ప్రజలకు గుటెర్రెస్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. UN శాంతి పరిరక్షక దళాలను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ దాడులు అంతర్జాతీయ చట్టం ప్రకారం యుద్ధ నేరాలుగా పరిగణిస్తామని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. కాగా పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ దళాలు ఈ దాడిని నిర్వహించాయని సూడాన్ సాయుధ దళాలు ఆరోపించాయి. కాగా రాపిడ్ సపోర్ట్ దళాలు ఈ ఆరోపణలను వ్యతిరేకించాయి.

**NSD**

-------------------------

**INDONESIA- NATURAL DISASTER**

ఇండోనేషియాలో వాయువ్య సుమత్రా ద్వీపంలో గత 15 రోజులుగా సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనలో వెయ్యి మందికి పైగా మరణించారు. 5 వేలకు పైగా ప్రజలు గాయపడ్డారు. 200 మందికి పైగా గల్లంతయ్యారు. ఈ విపత్తు కారణంగా లక్షకు పైగా ఇళ్ల నిర్మాణాలు ధ్వంసమయ్యాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మలక్కా జలసంధిపై ఏర్పడిన బలమైన తుఫాను సంభవించడంతో ఆగ్నేయాసియా దేశాలలో భారీ వర్షాలు కురిశాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. శ్రీలంక, థాయిలాండ్, మలేషియా, వియత్నాంలలో కూడా ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నారుయి. మొత్తం 2 వేల మంది మరణించారు.

ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో ఈ పరిస్థితులు మెరుగుపడ్డాయని ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం విపత్తు కారణంగా ధ్వసంమైన ప్రాంతాలను పునర్నిర్మించేందుకు సుమారు 3 బిలియన్ డాలర్ల ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు.

**NSD**

------------------------

**MP - CHEETAH**

ఆఫ్రికా నుండి పెద్ద పులులను కూనో జాతీయ పార్క్కు విజయవంతంగా తరలించిన నేపథ్యంలో, వచ్చే ఏడాది వర్షాకాలానికి ముందే వీరాంగన దుర్గావతి టైగర్ రిజర్వ్ రాష్ట్రంలో చిరుతలకు కొత్త నివాసంగా మారుతుందని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ అన్నారు. సాగర్ జిల్లాలోని నౌరాదేహిలో ఉన్న వీరాంగన దుర్గావతి టైగర్ రిజర్వ్ ను చితాలకు మూడవ ఆవాస కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఆయన పేర్కొన్నారు.

**NSD**

------------------------

**CRICKET - IND SA T20**

ఐదు టీ20 మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా ఈరోజు ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగే మూడవ మ్యాచ్‌లో భారత్, దక్షిణాఫ్రికా జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్ ప్రస్తుతం 1-1తో సమంగా ఉంది. చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్‌లో జరిగిన రెండవ మ్యాచ్ లో భారత్ 51 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.

**NSD**

------------------------

**IMD-WEATHER**

కర్ణాటక, తెలంగాణలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు చలి గాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లలో దట్టమైన పొగమంచు కమ్ముకునే అవకాశం ఉందని కూడా ఆ శాఖ పేర్కొంది. రేపటి వరకు అండమాన్ నికోబార్ దీవులలోని కొన్ని ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది.

**NSD**

**------------------------**

**MK MP-I 14.12.2025**
**PREZ-ENERGY DAY**

President Droupadi Murmu will felicitate the winners of the National Energy Conservation Awards 2025 and National Painting Competition on Energy Conservation 2025 in New Delhi today on the occasion of National Energy Conservation Day.The President is also scheduled to address the gathering at the event. Our correspondent has the details.

**(VC-SHIVANG)**

***National Energy Conservation Day is observed annually on December 14 to raise awareness about the importance of energy conservation and to highlight the nation's achievements in energy efficiency. The Bureau of Energy Efficiency (BEE), under the guidance of the Ministry of Power recognizes and encourages the efforts of industrial units, institutions, and establishments in reducing energy consumption by felicitating them with Energy Conservation Awards on this particular day. A total of 680 applications were received for National Energy Conservation Awards 2025 and the award structure comprises of 28 subsectors under 7 broad categories. Power Minister Manohar Lal will also attend the event and address the gathering to raise awareness about energy efficiency. SHIVANG MISRA , AKASHVANI NEWS,***

***DELHI.***

**SHIVANG/ 0639 HRS**

**SHUKLA : SAPNA DP-II 14.12.2025**

**PM-JORDAN-AMBASSADOR**

Prime Minister Narendra Modi's two-day visit to Jordan beginning tomorrow marks 75 years of diplomatic ties between the two countries. From phosphates fueling India's farms to deep cultural bonds, this partnership is set to grow stronger. Indian Ambassador to Jordan Manish Chauhan described it a milestone moment for trade, food security and people-to-people ties.

(**S/B-MANISH CHOUHAN)**

**VINOD KUMAR/DUBAI/MAIL/1048**

**MK MP-II 14.12.2025**

**UN CHIEF- CONDEMN SUDAN**

United Nations (UN) Secretary-General Antonio Guterres strongly condemned the drone attacks that targeted the UN peacekeeping logistics base in Kadugli, Sudan yesterday. Six personnel from the Bangladeshi peacekeeping contingent serving in the UN Interim Security Force for Abyei were killed and eight others injured. Abyei is a disputed area between Sudan and South Sudan.

Mr Guterres expressed his deepest condolences to the government and people of Bangladesh and to the families of the fallen peacekeepers, and wished a swift recovery to the injured. In the statement, the UN chief said that attacks targeting UN peace keepers may constitute war crimes under international law.

The Sudanese Armed Forces have accused the paramilitary Rapid Support Forces of carrying out the strike. However, RSF has denied the claim.

<><><>**KAUMUDEE/IANS/0826HRS**

**MK MP-II 14.12.2025**

**INDONESIA- NATURAL DISASTER**

In Indonesia, devastating floods and landslides in northwestern island of Sumatra have killed over 1,000 people over the past fortnight. More than 200 people are still missing while over 5 thousand people have been injured. More than one lakh homes and structures have been destroyed following the disaster. Rescue and relief operations are going on.

A rare and powerful cyclone formed over the Malacca Strait, brought heavy rainfall and triggering landslides in parts of Southeast Asian countries. Severe weather conditions also hit Sri Lanka, Thailand, Malaysia and Vietnam, killing about 2 thousand people in total.

Sumatra was hit by deadly torrential rains earlier this month, forcing about 1.2 million people to evacuate and move to temporary shelters.

President Prabowo Subianto said yesterday that the situation has improved as several areas, which were earlier cut off, are now accessible. As per estimates, the cost of rebuilding in the region following the disaster could reach up to 3 billion dollars.

**<><><>KAUMUDEE/NET/0809HRS**

**MK MP-I 14.12.2025**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has predicted cold wave conditions at isolated places over interior Karnataka and Telangana today. It also forecasts dense fog conditions over Assam ,Meghalaya, Haryana, Chandigarh , Delhi, Nagaland, Manipur, Mizoram ,Tripura, Punjab and Uttar Pradesh. The met department said that thunderstorms and lightning conditions are expected in parts of the Andaman and Nicobar Islands.

Meanwhile, the air quality in Delhi-NCR continues to be in the severe category. According to the Central Pollution Control Board, the average Air Quality Index of the national capital was recorded at 461 as of 7 this morning.

**SHIVANG/ 0721HRS**

**MK MP-I 14.12.2025**

**SCINDIA-POSTMAN**

Union Minister of Communications Jyotiraditya Scindia has described

postmen as bridges of trust who deliver not just letters, but banking, insurance, and government services to every home in India. He underlined their vital role in connecting rural India and advancing the nation's development. Mr Scindia said this while addressing a massive gathering of around 6,000 Gramin Dak Sevaks (GDS) from across Goa and Pune Region at the Gramin Dak Sevak Sammelan held at Kolhapur yesterday.

Highlighting India Post's unparalleled presence with over 1.65 lakh post offices serving nearly 6.5 lakh villages, the Minister called for transforming the Department into a modern logistics and service powerhouse, driven by innovation, reliability, and a strong value-based approach.

Recalling Prime Minister Narendra Modi's vision of "Dakiya ab bank laya", Mr Scindia emphasised how India Post has evolved beyond mail delivery to become a trusted enabler of financial inclusion and citizen services, while steadfastly preserving its core ethos of "Seva Bhav" — service to the people.

A major highlight of the Sammelan was the felicitation of 10 top performing Gramin Dak Sevaks from Maharashtra for their exceptional performance. **<><>MK/PIB/0438HRS**

**SHUKLA DP-I**
**14.12.2025**

**MP - CHEETAH**

Madhya Pradesh Chief Minister Mohan Yadav has said that Veerangana Durgavati Tiger Reserve will become the new home for cheetahs in the state before the monsoon next year, following the successful translocation of the big cats from Africa to Kuno National Park. The state cabinet has given in-principle approval to develop the Veerangana Durgavati Tiger Reserve, located at Nauradehi in Sagar district, as the third habitat in the state for the world's fastest animal. The first cheetah habitat was opened at the Kuno National Park (KNP) in Sheopur in September 2022, and the second one at the Gandhi Sagar Sanctuary in Mandsaur in April this year.

Referring to the cheetah project, Mr Yadav said, India, and Madhya Pradesh within India, is the only place in the world where cheetah rehabilitation is successful. KNP is home to 28 cheetahs, and the Gandhi

Sagar Sanctuary has two big cats. Eight cheetahs are expected to be brought to KNP from Botswana in January 2026. CM Yadav said, his government is also working to translocate many other wildlife species to the state.

**PTI/1150**

**SHUKLA DP-I 14.12.2025**

**BJP-CONGRESS RALLY**

BJP today hit out at the Congress party for allegedly creating confusion over the Special Intensive Revision (SIR) of the electoral rolls process. Addressing a press conference in New Delhi, party spokesperson Sambit Patra said that extensive discussions on electoral reforms had already taken place in Parliament. He noted that during these discussions, Union Home Minister Amit Shah had responded point by point to all the questions raised by the opposition. Mr Patra further claimed that the Congress is disrespecting India's constitutional bodies, adding that the strength of India's democracy is well known to all.

**BYTE-SAMBIT PATRA**

**SAKLEN/1151**

**CRICKET - IND SA T20**

In men's cricket, India will clash against South Africa in the third T20 match of the series at the Himachal Pradesh Cricket Association Stadium in Dharamsala this evening. The match will begin at 7 in the evening. The 5-match series is currently drawn at 1-1. Suryakumar Yadav-led Men in Blue will aim to make a comeback in the series after a major defeat by 51 runs in Mullanpur, New Chandigarh on Thursday.

Earlier, the Young Indian side won the series opener with a massive margin of 101 runs in Cuttack, showing an all-round performance against the Proteas.

The fourth match of the series will be played in Lucknow on Wednesday, while the final match is scheduled at the Narendra Modi Stadium in Ahmedabad on Friday.